



# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

18 శుక్రవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## హైకోర్టు కలెక్టర్ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తున్న మర్రిగూడ ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాసు

- కలెక్టర్ ' ఆమోదం తెలిపిన ఫైలును సైతం రిజెక్ట్ చేస్తానని వేధింపులు
- కలెక్టర్ ఈ ఫైల్ ఆపమన్నారంటూ ముఖం చాటుతున్న ఎమ్మార్వో
- 1632 /2002 డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంటుకు మద్దతు పలుకుతున్న వైనం
- ఈ ఫైల్ కు సంబంధం లేని 0-20 గుంటల భూమి చేస్తేనే ఫైల్ కంప్లీట్ చేస్తా



**మర్రిగూడ -సత్యనిష్ఠ**

జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ భూ వివాదాల్లో అక్రమంగా జోక్యం చేసుకుంటూ రైతులకు తీవ్ర అన్యాయం చేతున్నారు రైతు ఆవేదన వివరాల ప్రకారం కొండూరు గ్రామానికి చెందిన ఈద మారయ్య తండ్రి లింగయ్య సర్వే నంబర్ 182 లోని 3ఎకరాల భూమిని 1993లోనే (ఐశీష చీశీ. 1689/1993) కొనుగోలు చేశారు.రికార్డుల్లో క్లెరికల్ పొరపాటు: రిజిస్ట్రేషన్ 182 సర్వే నంబర్‌లో జరిగితే, రెవెన్యూ అధికారులు పొరపాటున రోర్ (ROR 1B) మరియు పహాణీలలో సర్వే నంబర్ 183 గా నమోదు చేశారు. సర్వే � పొసెషన్: రెవెన్యూ అధికారుల సర్వే ప్రకారమే ఈ భూమి పూర్తిగా మారయ్య స్వాధీనంలో (కబ్జా) ఉందనేది నిరూపణ అయ్యింది. హైకోర్టు ఆదేశాలు �c 2020 ప్రొసీడింగ్స్: ఈ పొరపాటు సవరణపై హైకోర్టు (బ్రొ చీశీ. 5471/2020) ఆదేశాల మేరకు, అప్పటి ఎమ్మార్వో విచారణ జరిపి 28.08.2020న ప్రొసీడింగ్స్ (Proc. No. B/383/2020) ఇచ్చారు.

2024 ఎమ్మార్వో ఇండార్స్‌మెంట్: 2024లో ఎమ్మార్వో విచారణ చేసి "ధరణిలో సరైన ఆప్షన్లు వచ్చిన వెంటనే మీ 182 సర్వే నంబర్ భూమి మీ పేరిట చేస్తాం" అని లిఖితపూర్వకంగా ఇండార్స్‌మెంట్ ఇచ్చారు.ఐసదరు భూమికి సంబంధించి భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోగా (Report No. 2600032170), జిల్లా కలెక్టర్ గారు పరిశీలించి 24-07-2026న ' ఆమోదం తెలుపుతూ' ఉత్తర్వులు జారీ చేశారు. అదే రోజున పాత రైతుల పేర్ల ఆన్‌లైన్ డిలీషన్ ప్రక్రియ కూడా పూర్తయింది 24.07.2026 డిలీషన్ & RSR వ్యత్యాసం: జూలై 24, 2026న ఆన్‌లైన్‌లో డిలీషన్ ప్రక్రియ పూర్తయింది. అయితే సర్వే నంబర్ 182లో RSR రికార్డుల ప్రకారం 3 గుంటల భూమి ఎక్కువ చూపించినందు డిలీట్ అయిన భూమి సాంకేతిక సమస్యతో నాకు ఆన్‌లైన్ ఎక్కలేదు. అయితే, రికార్డులను నా పేరిట ఆన్‌లైన్ చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేయడంలో ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాసు కావాలనే ఆలస్యం చేస్తున్నారు. 07-09-2026 ప్రజావాణిలో కలెక్టర్ గారు ఆర్‌డీఓను ఆదేశించగా, 15-09-2026న ఆర్‌డీఓ వద్దకు వెళ్లి విన్నవించాను. ఆర్‌డీఓ తహసీల్దార్‌కు వివరణ కోరగా ఈ ఫైల్ ను రిజెక్ట్ చేయమని కలెక్టర్ చెప్పారు అని " ఎమ్మార్వో చెప్పారు అంతేకాకుండా, ఈ ఫైల్ కు సంబంధం లేని సంబంధం లేని 181 సర్వే నంబర్ లోని 20 గుంటల భూమిని వేరే వారికి ఇస్తేనే ఈ ఫైల్ వారం రోజులలో చేస్తానని, లేదంటే రిజెక్ట్ చేస్తానంటూ ఎమ్మార్వో అక్రమ ఒత్తిళ్లకు గురిచేస్తున్నారు. పైగా డిలీట్ అయిన పాత రైతుల చేత మళ్లీ అప్లికేషన్లు దాఖలు చేయిస్తూ కుట్రలు పన్నుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ ఫైలుకు రేటు నిర్ణయించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ఆమోదించిన ఫైలు ప్రకారం తన భూమిని ఆన్‌లైన్ ఎక్కించి పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని, కలెక్టర్ ఆర్డర్లనే లెక్కచేయకుండా అక్రమాలకు పాల్పడుతున్న తహసీల్దార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈద మారయ్య డిమాండ్ చేశారు.

## పిట్టలగూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

- గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి



**నలగొండ --సెప్టెంబర్ 17 (సత్య నిష్ఠ )**

పిట్టలగూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను అని ఆ గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామం నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం లో ఉందని అన్నారు. తాను సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. గ్రామంలో 10 వార్డులు ఉన్నాయని అన్నారు. తమ గ్రామానికి 19 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వివో బిల్డింగు , అంగన్వాడి బిల్డింగ్లు తమ గ్రామానికి మంజూరు అయినవి అని అన్నారు. పనులు కూడా ప్రారంభమైనవి అని అన్నారు . గ్రామ ఉప సర్పంచ్ మార పాక అంబేద్కర్ మాట్లాడుతూ గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా మంజూరు అయినట్లు తెలిపారు. 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు వేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మల్లారెడ్డి బాగా అభివృద్ధి చేశారని అన్నారు గ్రామంలో ఉన్న మైనార్టీ స్కూల్లో బోర్ వేయించినట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు బాగా నడుస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పవన్ కుమార్ లలితా రాజశేఖర్, పాలడుగు సైదమ్మ శేఖర్ పాల్గొన్నారు.

## రేవెల్లి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

- గ్రామ సర్పంచ్ బట్టు శ్రీను




**నల్లగొండ-సెప్టెంబర్ 17 (సత్యనిష్ట)**

రేవెల్లి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాము అని గ్రామ సర్పంచ్ బట్టు శ్రీను అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామం నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో ఉందని అన్నారు. తాను గ్రామ సర్పంచ్గా గెలిచిన తర్వాత గ్రామ అభివృద్ధి కోసం అన్ని రకాలుగా కృషి చేస్తున్నానని అన్నారు .గ్రామానికి 30 వరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని అన్నారు.ఐఇంకా అనేకమందికి ఇండ్లు మంజూరు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామంలో పైపులైన్ లీకేజీ అయితే వాటిని సెట్ చేశామని అన్నారు. తమ గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు.మంచినీళ్లు అన్ని ఇళ్లకు వస్తున్నాయని అన్నారు . గ్రామంలో సిసి రోడ్ల సమస్యలు కొన్ని ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే ఉప్పల మల్సూర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



**జిల్లా కలెక్టర్ తేజస్ పవర్**

**సూర్యాపేట (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్)**

సూర్యాపేట నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే, ప్రజా ఉద్యమ నాయకుడు ఉప్పల మల్సూర్ కుటుంబ పరిస్థితులపై వచ్చిన వార్తను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం మోతె మండలం సిరికొండలోని మల్సూర్ కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి వారి పరిస్థితులను పరిశీలించి మల్సూర్ కుటుంబం నివసిస్తున్న ఇంటిని, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్సూర్ కోడళ్లు పుష్పలత, యశోదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళు మంజూరు చేయిస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్ ప్రతులను జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు. కుటుంబ సభ్యుల ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన అనంతరం అర్హతల మేరకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సిరికొండలో గల అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అంగన్వాడి కేంద్రం మరమ్మతుల కోసం 3 లక్షలు కేటాయించారు.ఈ కార్యక్రమంలో మోతే తాసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో సందీప్ కుమార్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా , గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మనబోలు లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



**నల్లగొండ-- సెప్టెంబర్ 17( సత్యనిష్ట):** సృష్టికివృత్తి నైపుణ్యానికి మూలం గురువారంశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా అమ్మనబోలు గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఎలకుర్తి నరసింహ చారి ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గ్రామ సర్పంచ్ కొంపెల్లి సైదులు ,ఉప సర్పంచ్ చిలుకూరి సునీత మల్లేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు విశ్వకర్మ సంఘం నాయకులు డాక్టర్ బిక్షమయ్య గిన్నెల రవి, రాచకొండ శశిద్రాచారి, గిన్నెల బిక్షమాచారి అనుముల వెంకటాచారి ,చంద్రమౌళి చారి, కొల్లోజు నరేష్, రమేష్ చారి, గిన్నెల శివప్రసాద్ చారి పలువురు విశ్వకర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారమే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ధ్యేయం.

- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**



**కోదాడ - సెప్టెంబర్ 17 (సత్యనిష్ట)** కోదాడ మెగా జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ చేసిన చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ కోదాడ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల ఆధ్వర్యంలో కోదాడలోని 19వ తారీఖున శనివారం సిసి రెడ్డి స్కూల్ నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో గురువారం ఆవిష్క రించారు. నిరుద్యోగ యువతీ యువకుల కు ఉపాధి కల్పించడ మే లక్ష్యంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లు కోదాడ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల లో సంక్షేమం అభివృద్ధి తో పాటు నిరుద్యోగ సమస్య పరిష్కారమే మంత్రి ఎమ్మెల్యేల ధ్యేయం అని, అన్ని వర్గాలకు మేలు మంత్రి ఎమ్మెల్యేల తోనే సాధ్య మవు తుందన్నారు .ఈ జాబ్ మేళాలో సుమారు 300 ప్రముఖ కంపెనీలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చింతకుంట్ల సూర్యం, తమన బోయిన వీరబాబు, మల్లు వెంకటరెడ్డి, మణెమ్మ, వెంకటేశ్వర్లు, అభిరామ్, వేణు, అమర్ సింగ్, నర్సిరెడ్డి, శ్రీనివాస్, శ్రీను, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**నల్లగొండ-సెప్టెంబర్ 17 (సత్యనిష్ట)** జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు చిరుమర్తి లింగయ్య తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, ఘనంగా వేడుకలు నిర్వహించి ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక కీలకమైన రోజు అని, ఈ రోజున హైదరా బాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమై దేశ సమైక్యతలో భాగమైందని వారు పేర్కొన్నారు. ఆ చారిత్రక పరిణామాని కి దారితీసిన ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌ మత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రజలంతా సోదరభా వంతో కలిసిమెలిసి ఉండటమే జాతీయ సమైక్యతకు నిజమైన ప్రతీక అన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ఉన్న



ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేస్తూ, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపుని చ్చారు. జాతీయ సమైక్యతను కాపాడుతూ, తెలంగాణ ప్రజల ఐక్యతను మరింత బలోపేతం చేసుకొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమష్టిగా ముందుకు సాగు దామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో.. మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి ,బక్క పిచ్చయ్య అభిమన్యు శ్రీనివాస్,కంచన పల్లి రవీందర్ రావు, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్ తిప్పర్తి నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు, అయిత గోని యాదయ్య పల్ రెడ్డి రవీందర్ రెడ్డి దేప వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఎస్కే కరీం పాషా బొజ్జ వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ త ౕ ం వ ం ్మ ల లింగస్వామి,కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్,.. మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి మెరుగు గోపి,.. జమాల్ ఖాద్రి,పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి,మిర్యాల యాదగిరి పొనుగోటి జనార్దన్ రావు,అల్లి వేణు తవిటి కృష్ణ కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్ కన్నారావు, కడారి కృష్ణయ్య గోండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్ రెడ్డి సల్వాది సైదులు,పంతంగి శ్రీనాద్ నారగోని నర్సింహ, పెండెం ధనుంజయ మామిడి పద్మ, కోంద్ర స్వరూప, కొప్పోలు విమలమ్మ, నర్రా నిర్మల కంచర్ల విజయ..చందు వంశీ,వజ్జే శ్రీనివాస్ కంకణాల వెంకట్ రెడ్డి, మోదుగు రాజవర్ధన్ రెడ్డి,జహంగీర్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించే మతోన్మాదులకు బుద్ధి చెప్పండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**

**భువనగిరి-- సెప్టెంబర్ 17 (సత్య నిష్ట)**

నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందని కానీ కొంత మంది మతోన్మాదు లు చరిత్రను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తూ నేటి తరానికి తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని అలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా గురువారం రోజున కాచారం గ్రామంలోని నాటి తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు దుంపల మల్లారెడ్డి గారి స్థూపానికి పూల మాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ నాటి నిజాం పాలన బాంచన్ దొర అన్న బడుగు జీవులతో బంధుకులు పట్టించి నిజాం పాలనను అంతమొందించి ంది కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో గానీ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో గానీ పాల్గొనని వారు నేడు దేశభక్తి గురించి మాట్లాడుతూ తెలంగాణ పోరాటాన్ని హిందూ ముస్లింల పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తూ భవిష్యత్ లో చరిత్ర హీనులుగా మిగులుతారు అని విమర్శించారు. బ్రిటిష్



పాలకులకు లొంగిపోయి వారి అనుకూలంగా వ్యవహరించిన శక్తులు నేడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ--ముస్లిం పోరాటంగా వక్రీకరిం చడం ద్వారా ప్రజల మధ్య మత విభజనల ను సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని విమర్శించారు. నిజాం ముస్లిం పాలకుడైనప్పటికీ తెలంగాణలోని అనేక మంది భూస్వాములు, జమీందార్లు, జాగీర్దార్లు హిందువులు ఎక్కువ మంది ఉన్నారని ప్రజలను పీడించిన దాంట్లో హిందువులు ముస్లింలు తేడా లేదని దోపిడీకి మతం లేదని అన్నారు. పేద రైతులు, కూలీలు, మహిళలు, అణగారిన వర్గాలు కుల, మత భేదాలను అధిగమించి సాగించిన ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగాలను ఓట్ల కోసం వక్రీకరించడం, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజేస్తూ వారి ఆశయాల సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పనిచేస్తుందని మల్లేశం స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని నిజాం నవాబుకే గోరికట్టిన ప్రజలు మతోన్మాదుల తప్పుడు ప్రచారాలను ఎండగట్టి రాజకీయంగా సమాధి చేస్తారని తెలియజేశారు. సాయుధ పోరాట యోధుల ఆశయాలు సాధించడం అంటే నేటి ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడడం ద్వారానే వారికి ఘనమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఒంటేరు పెంటారెడ్డి, సిపిఎం యాదగిరిగుట్ట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే లతీఫ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్, సిఐటియు జిల్లా నాయకులు సీస శ్రీను, దుంపల రజిత ,శాఖ కార్యదర్శి శంకర్ నాయకులు బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన కొనసాగుతుంది



- **నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్**

**కోదాడ-సెప్టెంబర్ 17 (సత్యనిష్ఠ)**
తెలంగాణలో ప్రజా సంక్షేమ మే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. నడిగూడ మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం పెట్టుకొని సామాజిక న్యాయ సాధనే ధ్యేయంగా ప్రజా పాలన కొనసాగు తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు, కోదాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందు కు అత్యధిక నిధులు కేటాయిస్తూ.అభివృద్ధి కి బాటలు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్నా మనీషా, పోలేబోయిన విజయ, గుండు మహేందర్, ప్రసాద్, కాసాని మాధవి, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు సవిత, కొండలమ్మ, శకుంతల, స్వర్ణ కుమారి, కవిత, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, వివో లావణ్య, లైన్ మెన్ వేణుగోపాల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వంశి, గ్రామస్తులు పాతకోట్ల శ్రీనివాస్, శ్రీరాముల శ్రీనివాస్, శ్రీరాముల ఈశ్వర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవామృతం తో భూసారం పెరుగుతుంది




**కోదాడ - సెప్టెంబర్ 17 (సత్యనిష్ఠ)**
మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల సాగులో జీవామృతం వాడితే భూసారం పెరుగుతుందని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి) తెలిపారు. గురువారం మండల పరిధిలోని రత్నవరం గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు కన్నె బోయిన రామారావు ప్రకృతి వ్యవసాయ క్షేత్రం లో నిర్వహించిన జీవామృతం తయారి పై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయనిక వ్యవసాయం తో నేలలో సారం పూర్తిగా తగ్గిందని మళ్లీ నేల పునర్జీవం కావాలంటే జీవామృతం వాడాలన్నారు. ఇది చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్న దని తక్కువ పెట్టుబడి సరి పోతుంది అన్నారు. జీవామృతం తయారీ కి కావలసిన పదార్థాలు 200 లీటర్ల నీళ్లు, ఐదు లీటర్ల ఆవు మూత్రం, రెండు నుంచి మూడు కిలోల ఆవు పేడ, రెండు కిలోల పాత బెల్లం, రెండు కిలోల పప్పుల పిండి, పిడికెడు పుట్ట మట్టి సరిపోతుందన్నారు. మొత్తం ఒక డ్రమ్ములో కలిపి, రెండు నుండి మూడు రోజుల పాటు ఊరనియాలన్నారు. ప్రతి రోజు ఉదయం రెండు నిమిషాలు సాయంత్రం రెండు నిమిషాలు కర్రతో సవ్య దిశలో కలియ తిప్పాలన్నారు. అనంతరం తయారైన జీవామృతాన్ని నీటి ద్వారా నేలకు పాలించాలని తెలిపారు. పంటపై కూడా నేరుగా పిచికారి చేయవచ్చు అన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు కూడా తమకున్న వ్యవసాయ భూమిలో ఆర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వర రావు, రైతులు కన్నె బోయిన రామారావు, రామిని సైదిరెడ్డి, మిరియాల ఆంజనేయులు పాల్గొన్నారు.

## దోనేలపల్లి, ఓజాబంద ప్రాంతాల్లో నల్లరాయి క్వారీలతో ఆదివాసులకు తీవ్ర అన్యాయం

- **క్వారీ లీజులు తక్షణమే రద్దు చేయాలి**
- **పీసా గ్రామసభను ఖూనీ చేస్తూ, 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తే న్యాయపోరాటం తప్పదు**
- **బాధితులు, గ్రామీణ ప్రజల ఏకగ్రీవ తీర్మానం**
- **న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం:ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను**

**విఆర్ పురం-సత్యనిష్ఠ**
పోలవరం జిల్లా, గంగవరం మండలం, సూరంపాలెం, జగ్గం పాలెం, జీఎంపాలెం పంచాయతీల పరిధిలోని ఓజాబంద, దోనేలపల్లి గ్రామాల పరిసరాల్లో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న నల్లరాయి బ్లాక్ గ్రానైట్ క్వారీల లీజులను తక్షణమే రద్దు చేయాలని బాధితులు, రైతులు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. దోనేలపల్లి కేంద్రంగా మాజీ సర్పంచ్ బల్లెం శివకుమార్ దొర అధ్యక్షతన మూడు పంచాయతీల గిరిజనులు, రైతులతో సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ, ఆదివాసుల జీవనాధారమైన పంట పొలాలను, నివాస గృహాలను ధ్వంసం చేస్తూ పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్న నల్లరాయి క్వారీలను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగబద్ధంగా లభించిన పీసా



చట్టం - 1996 ప్రకారం మైనింగ్ లీజులు ఇవ్వాలన్నా లేదా ఏ చిన్న నిర్ణయం తీసుకోవాలన్నా గ్రామసభ ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. కానీ అధికారులు, మైనింగ్ మాఫియా కలిసి పీసా గ్రామసభ అధికారాలను పూర్తిగా ఖూనీ చేస్తూ, ప్రజల అనుమతి లేకుండా అక్రమంగా లీజులు కట్టబెట్టారని మండిపడ్డారు. భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంతాల భూమి బదిలీ క్రమబద్ధీకరణ చట్టం 1/70 చట్టం ప్రకారం గిరిజనేతరులకు భూములు లేదా మైనింగ్ హక్కులు బదిలీ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక సమతా తీర్పు ప్రకారం ఏజెన్సీలోని ఖనిజ సంపదపై గిరిజనులకు మాత్రమే సర్వహక్కులు ఉంటాయని, రాజ్యాంగాన్ని మించి వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ క్వారీల వల్ల నిరంతరం భారీ బాంబు బ్లాస్టింగ్స్ జరిగి భూకంపం వచ్చినట్లు ఇళ్లు బీటలు వారి కూలిపోయే ప్రమాదం ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్స్ వల్ల పంట పొలాల్లో భారీ రాళ్లు పడుతున్నాయని, నిరంతరం తిరిగే క్రషర్లు, వాహనాల వల్ల వచ్చే దుమ్ము ధూళితో ప్రజల ఆరోగ్యం పాడవుతోందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడికి కాలుష్య రహిత వాతావరణంలో స్వేచ్ఛగా జీవించే ప్రాథమిక హక్కు ఉందని, దానిని ఈ క్వారీల ద్వారా కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. క్వారీ వ్యర్థాల వల్ల సూరంపాలెం ప్రాజెక్టు నీరు, ముసిరిమిల్లి కెనాల్ కాలుష్యమవుతున్నాయని, ఎర్రంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు భద్రత కరువైందని తెలిపారు. అడవులను నరికివేయడం వల్ల వన్యప్రాణులు అంతరించిపోతున్నాయని, ఈ క్వారీల వలన రాజకీయ నాయకులు మాత్రమే లాభపడుతూ ఆదివాసులను రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, స్థానిక పీసా గ్రామసభను తొక్కేస్తూ బాధితులపై, రైతులపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేయడం అత్యంతదారుణమన్నారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పిఓ , సబ్ కలెక్టర్/ఆర్డీవో గారు తక్షణమే స్పందించి ఈ నల్లరాయి క్వారీ లీజులను రద్దు చేయాలని, లేనిపక్షంలో ఢిల్లీ స్థాయి వరకు వెళ్లేలా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ ఉపాధ్యక్షులు కంగాల అబ్బాయి దొర, కుంజం దొంగబాబు, చేదం సంకురు దొర, చేదం మరియమ్మ, చోడి బాపనమ్మ, సారపు రాముదాసు దొర, బల్లెం ఆదిలక్ష్మి, కుంజం గోవిందరాజు, చోడి ఏడుకొండల రావు దొరతో పాటు పరిషత్ నాయకులు చోడి ప్రదీప్కుమార్ దొర, పీఠ ప్రసాద్, కలముల ప్రసాద్ దొర, గంగాభవాని, అరుణ కుమారి, రాజన్న దొర, శివకుమార్ దొర తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో ఎంబిబిఎస్ సీటు సాధించిన తెల్లబల్లి గ్రామ వాసి

**కోదాడ - సెప్టెంబర్ 17 (సత్యనిష్ఠ)**
సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామ వాసి మాజీ సైనికులు నెమ్మాది రామారావు కుమార్తె సహస్ర కు తెలంగాణ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం బి బి ఎస్ సీటు సాధించింది. గ్రామం లో మొదటి విద్యార్థిని గా ప్రతిష్టాత్మక మైన తెలంగాణ ప్రభుత్వ వైద్య కళాశాల లో ఎం బి బి ఎస్ సాధించింది. దేశ వ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్ష లో మంచి ర్యాంక్ సాధించడం ద్వారా సహస్ర ఈ అవకాశం పొందింది. కష్ట పడి చదివి, పట్టుదల తో లక్ష్యాన్ని సాధించిన సహస్ర కు కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, ఉపాధ్యాయు లు మరియు శ్రేయోభిలాషులు అభి నందనలు



తెలిపారు. సహస్ర భవిష్యత్తు లో వైద్య రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజాని కి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు, అని మాజీ సైనికుడు నెమ్మాది రామారావు కుటుంబానికి ఇది గర్వ కారణమైన సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కష్ట పడి చదివి తే సాధ్యం కానిది లేదు, అని సహస్ర విజయాన్ని చూసి చెప్పుకో వచ్చు అని గ్రామస్థులు నాయకులు అన్నారు.

# మరణం దాటి... మరో ఇద్దరికి కంటి చూపు

- గుడుగుంట్లపాలెం గ్రామస్థురాలు సోమమ్మ నేత్రదానం
- ఆదర్శంగా నిలిచిన యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడి కుటుంబం



సూర్యాపేట–సెప్టెంబర్ 17 (సత్యనిష్ఠ)

ఒక ఆదర్శప్రాయమైన నిర్ణయం రెండు జీవితాల్లోని చీకట్లను తరుముతూ వెలుగులు నింపనుంది. కార్నియా అంధత్వంతో బాధపడే ఇద్దరికి కంటి చూపును ప్రసాదించనుంది. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామానికి చెందిన యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి తల్లి సోమమ్మ మంగళవారం రాత్రి కార్డియాక్ అరెస్ట్‌తో మరణించారు. పుట్టెడు దు:ఖంలోనూ ఆమె కుటుంబ సభ్యులు సోమమ్మ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఐ డొనేషన్ సెంటర్‌ను సంప్రదించగా, అదే రాత్రి వారు గుడుగుంట్లపాలెం



గ్రామానికి చేరుకుని రెండు కంటి పొరలను సేకరించారు. కార్నియా అంధత్వంతో బాధపడే ఇద్దరికి వాటిని అందించి కంటి చూపును ప్రసాదించనున్నట్లు ఐ డొనేషన్ సెంటర్ ప్రతినిధి చిరునోముల చంద్రశేఖర్ తెలిపారు. చైతన్యవంతమైన నిర్ణయం తీసుకుని స్ఫూర్తిగా నిలిచిన బక్కా సోమమ్మ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా సోమమ్మకు ఇద్దరు కుమారులు, ఐదుగురు కూతుళ్లు. గుడుగుంట్లపాలెం గ్రామంలో నేత్రదానం చేసిన మొదటి వ్యక్తి సోమమ్మనే అవడం అభినందనీయం.

## ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు తప్పించుకుంటానికే విజిలెన్స్ తనిఖీలు

- గత నాలుగు సంవత్సరాలుగా
- పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయాలి
- విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోకండి
- బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఏమాత్రం చలనం లేదు
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



నల్లగొండ --సెప్టెంబర్ 17 (సత్యనిష్ఠ)

పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయడం చేతగాక ఇంజనీరింగ్ కాలేజీలో విజిలెన్స్ తనిఖీలు అని చెప్పి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు బకాయిలను ఎగ్గొట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిన తర్వాత కాలేజీల మీద విజిలెన్స్ దాడులు చేయండి అని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సూచించారు. పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిగ శ్రీనివాస్ సదానందం ఇంద్రం రజక వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సిరాజ్ ఫ్లెక్సీ యజమాని సిరాజ్ మృతి

- నివాళులు అర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి



నల్లగొండ –సెప్టెంబర్ 17( సత్య నిష్ఠ)

సిరాజ్ ఫ్లెక్సీ యజమాని, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సిరాజ్ మరణించడంతో వారి ఆకస్మిక మృతి పట్ల.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు వారి భౌతిక దేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కార్పొరేటర్లు.. పెరిక యాదయ్య, బాణావత్ దీప్లా పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్ కొండూరి ప్రవీణ్ రెడ్డి, గోపగోని రాజశేఖర్ తోపాటు జహంగీర్, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

సిపిఎం మండల కార్యదర్శి. బెల్లంకొండ సత్యనారాయణ



కోదాడ – సెప్టెంబర్ 17 (సత్యనిష్ఠ)

తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ--ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరిస్తూ బీజేపీ చరిత్రను వక్రీకరిస్తోందని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. గురువారం నడిగూడెం మండలం సిరిపురం గ్రామంలో అమరవీరుల స్తూపాల వద్ద విప్లవ వీరులకు జోహార్లు తెలియజేస్తూ బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం మతాల మధ్య జరిగిన ఘర్షణ కాదని, నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు సాగించిన మహత్తర ప్రజా పోరాట మని స్పష్టం చేశారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన ఈ పోరాటంలో హిందూ, ముస్లిం ప్రజలు కలిసి పాల్గొన్నారని తెలిపారు. నడిగూడెం మండలం లోని సిరిపురం గ్రామంలో నాటి దళాలకి శిక్షణ ఇచ్చే కేంద్రంగా ఉండేదని దీనిలో తాళ్లూరు జనార్దనా చారి, వెంపటి రామ కోటయ్య, చల్ల రామయ్య, ఇంకా అనేక మంది నాయకత్వంలో పెద్ద దెన్ను నిర్వహించే వారిని జనార్ధన చారిని పట్టుకొని కాల్చి చంపడం జరిగిందని అనేక ఇండ్లు లూటీ జరిగినాయి, అని ప్రజల మీద నిర్బంధం ఉండేదని ఈ సందర్భంగా అనేక మంది అమరులయ్యారని వారన్నారు. సుందరయ్య గారి నాయకత్వం లో తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత కమ్యూనిస్టుల కే దక్కుతుందని అన్నారు. భూమి కోసం సాగిన పోరాటం లో పేద రైతులు, వ్యవసాయ కార్మికుల కు భూమిపై హక్కు కల్పించేందుకు కమ్యూనిస్టులు ముందుండి పోరాడారని పేర్కొన్నారు. ఈ పోరాటం కేవలం రాజకీయ ఉద్యమం మాత్రమే కాదని, భూమి కోసం, సామాజిక విముక్తి కోసం జరిగిన ప్రజా ఉద్యమమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు యోధులు రక్త తర్పణం చేశారని ఆయన తెలిపారు. అనేక మంది నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు ప్రాణాలను త్యాగం చేసి ప్రజా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు. వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ లో సామాజిక, రాజకీయ మార్పులకు పునాది పడిందన్నారు. అదే విధంగా సాయుధ పోరాటం ద్వారా సుమారు 3,000 గ్రామాలను వెట్టి చాకిరీ నుంచి విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టు ఉద్యమాని దేనని అన్నారు. దొరలు, భూస్వాముల ఆధిపత్యం లో కొన సాగిన వెట్టి చాకిరీ, దోపిడీ కి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటం నిర్వ హించారని పేర్కొన్నారు. ప్రజల శ్రమకు విలువ ఉండాలని, వెట్టి చాకిరీ నిర్మూలన జరగాలని కమ్యూనిస్టులు ఉద్య మించారని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో నేటి బీజేపీ రాజకీయ పార్టీగా పుట్ట లేదని అన్నారు. అయినప్పటికీ నేడు ఆ పోరాట చరిత్రను తమకు అను కూలంగా మార్చు కునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు పూసి హిందూ, ముస్లింల మధ్య ఘర్షణగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాల ను వక్రీకరించడమే నన్నారు. నిజాం నిరంకుశ పాలన కు, భూస్వామ్య దోపిడీ కి, వెట్టి చాకిరీ కి వ్యతి రేకంగా ప్రజల ను సమీకరించి పోరాడింది కమ్యూనిస్టు పార్టీయేనని అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం ప్రజల తో కలిసి పోరాడిన కమ్యూనిస్టు లే తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులని స్పష్టం చేశారు. చరిత్ర ను వక్రీకరించి ప్రజల ను తప్పుదోవ పట్టించే ప్రయత్నాల ను తిప్పి కొట్టాలని, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాల ను నేటి తరానికి తెలియ జేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం గ్రామ కార్యదర్శి పసుపులేటి వెంకటేశ్వర్లు అధ్యక్షుతన జరిగిన ఈ సమావేశం లో మండల కమిటీ సభ్యులు కొరట్ల శ్రీనివాస్, వై వీరాంజ నేయులు, పసుపులేటి నాగమణి, భద్రమ్మ, కొత్తపెల్లి వెంకన్న, వీరయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.